# AI డేటా సెంటర్లపై  ప్రజా సదస్సు

**6** సెప్టెంబర్ **2026 ,** విశాఖపట్నం
సొసైటీ ఫర్ గ్రీన్ విశాఖ నిర్వహణలో

విశాఖపట్నం, ఇంకా భారతదేశ వ్యాప్తంగా, హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్లు వేగవంతంగా విస్తరిస్తున్నాయి . వీటిని మన ప్రభుత్వాలు అభివృద్ధికి సూచీలుగా చూపిస్తుండగా, ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి భిన్నంగా ఉంది. పలు దేశాలలో ప్రజలు ఎందుకు డేటా సెంటర్లను వ్యతిరేకిస్తున్నారు? మన ప్రభుత్వాలు ఎందుకు ఈ వనరుల దోపిడీనీ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో ఎటువంటి పారదర్శకత లేకుండా వేల కోట్ల రాయితీలిచ్చి ఆహ్వానిస్తున్నాయి? ఈ 'టెక్నాలజీ' ప్రాజెక్టుల పర్యవసానాలు మన భవిష్యత్తుపై, మన పర్యావరణంపై, మన సమాజంపై ఎలా ఉండబోతున్నాయి? ఈ విషయాలను సమగ్రంగా అర్థం చేసుకొని, మన భవిష్యత్తును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఈ సదస్సు ఉద్దేశ్యం.

## Talks (Telugu)

| Time | Session | Speaker |
|---|---|---|
| 09:00 AM | *రిజిస్ట్రేషన్లు, ఎక్స్‌పో సందర్శన, టీ* | |
| 10:00 AM | *సాంస్కృతిక కార్యక్రమం* | |
| 10:20 - 10:30 AM | *ప్రారంభోత్సవం* | |
| 10:30 - 11:00 AM | ఎవరి అభివృద్ధి? ఎవరి వనరులు? ఎవరి భవిష్యత్తు? | EAS శర్మ , రిటైర్డ్ IAS ఆఫీసర్ |
| 11:00 - 11:30 AM | బిగ్ టెక్ ఏఐ డేటా సెంటర్లను ఎలా అర్థం చేసుకోవాలి? ఇవి నిజంగా అనివార్యమేనా? | శ్రీపత్ రాయ్ కె, స్వేచ్ఛ ఏపీ |
| 11:30 - 12:00 PM | డేటా సెంటర్ల కోసం నిర్మిస్తున్న సోలార్, హైడ్రో, థర్మల్ ప్లాంట్లు, వాటిపై ప్రజా వ్యతిరేకత | వి. ఎస్. కృష్ణ , మానవ హక్కుల వేదిక |
| 12:00 - 12:30 PM | డేటా సెంటర్లు, పర్యావరణ న్యాయం, పారదర్శకత: బేఖాతరైన చట్టాలు | డి. నాగశైల న్యాయవాది, మద్రాస్ హైకోర్టు |
| 12:30 - 02:00 PM | *భోజన విరామం* | |
| 01:45 - 02:00 PM | *సాంస్కృతిక కార్యక్రమం* | |
| 02:00 - 02:30 PM | డేటా సెంటర్ల కోసం భారీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు: పర్యావరణ ప్రభావాలు | సాగర్ దారా, పరిశోధకులు, SAPACC |
| 02:30 - 02:35 PM | డేటా సెంటర్లు, విద్యుత్ సరఫరా వ్యవస్థపై పొంచి ఉన్న ముప్పు | కె. అశోక్ రావు, AIPEF |
| 02:35 - 02:50 PM | నీటిపై హక్కులు: పోలవరం నీటి అసమాన పంపకాలు | యూ నారాయణ రాజు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ |
| 02:50 - 03:05 PM | ప్రశ్నించే గొంతుల అణిచివేత, నిఘా వ్యవస్థలు | అజయ్ కుమార్ దారా, కంటెంట్ క్రియేటర్ |
| 03:05 - 03:20 PM | మన వారసత్వం. మన ముందు.. మన తరువాత... | జయశ్రీ హతంగడి, హెరిటేజ్ నరేటర్ |
| 03:20 - 03:50 PM | ఉత్తరాంధ్ర అభివృద్ధి క్రమం: డేటా సెంటర్లుపై ప్రజా ప్రతిఘటన | డా. బి. గంగారావు,మాజీ కార్పొరేటర్ |
| 03:50 - 04:45 PM | *ప్రజా దర్బార్* | |
| 04:45 - 05:00 PM | సంఘీభావ ప్రకటనలు, వైజాగ్ డిక్లరేషన్, తదుపరి కార్యాచరణ | |

## Panels (English)

| Time | Panel Theme | Panelists |
|---|---|---|
| 11:00 - 11:45 AM | Subversion of the Law, Regulatory Lapses and the State | • Sherley Hepsiba, Teaching Associate, DSNLU<br>• D Nagasaila, Advocate, Madras High Court<br>• Chakradhar, LibTech India<br>• Rohith G, HRF, Advocate, AP High Court |
| 11:45 - 12:30 PM | Big Tech Monopolies, Expansion of AI and the Question of Sovereignty | • Sai Phanindra, Swecha AP<br>• Dr Suruchi Kumari, Researcher, DEF<br>• Sushmita, Pulitzer Fellow, Researcher<br>• Sameer Bajaj, Aapti Institute |
| 02:00 - 02:45 PM | Social Impacts & Resistance Against Data Centers | • Sohan Hatangadi, Environmental, Civic activist<br>• Dr B Gangarao, Ex-Corporator<br>• Sushmita, Pulitzer Fellow, Researcher<br>• Prasanth Reddy, Lawyer |
| 02:45 - 03:30 PM | The Uncounted Costs of AI Data Centres | • Manideep Gudela, Energy Researcher<br>• Sagar Dhara, Researcher, SAPACC<br>• Prof Byragi Reddy, Andhra University<br>• Sherley Hepsiba, Teaching Associate, DSNLU |

## Concept Notes

## Talks

ప్రధానోపన్యాసం: ఎవరి అభివృద్ధి**?** ఎవరి వనరులు**?** ఎవరి భవిష్యత్తు**?**

ఏఐ డేటా సెంటర్లను మన ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న తరుణంలో, ఇవి ఎవరి అభివృద్ధి కొరకు స్థాపిస్తున్నారు? ఎవరి వనరులు వాడుకుంటున్నారు? ఎవరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటున్నారు? అనే ప్రశ్నలు కీలకం. డేటా సెంటర్లు తెచ్చిపెట్టే పర్యావరణ, ఆర్థిక, నీటి కొరత, విద్యుత్ సమస్యలకు ఎవరు బాధితులు అవుతున్నారు? ప్రభుత్వం ఇస్తున్న సడలింపులు, రాయితీలను పరిశీలించి, అతి తక్కువ ఉపాధిని కల్పించే ఈ ప్రాజెక్టులు ఎవరికి ఉపయోగపడుతున్నాయి అనే చర్చ చాలా కీలకం.

ప్రసంగం **1:** బిగ్ టెక్ ఏఐ డేటా సెంటర్లను ఎలా అర్థం చేసుకోవాలి**?** ఇవి నిజంగా అనివార్యమేనా**?**

అసలు ఈ ఏఐ డేటా సెంటర్లు అంటే ఏమిటి? ఎందుకు ఇంత పెద్ద మొత్తంలో డేటా సెంటర్ ప్రాజెక్టులు భారత దేశానికి తరలివస్తున్నాయి? విశాఖ నిజంగా 'ఐటీ హబ్' గా మారబోతుందా? డేటా సెంటర్లను మరింత లోతుగా అర్థంచేసుకొని, వాటిపై పలు దేశాల్లో వస్తున్న వ్యతిరేకతకు కారణాలను, బిగ్ టెక్ సంస్థల చేతుల్లో ఈ డేటా సెంటర్లు కేంద్రీకృతం అవ్వడం వలన వచ్చే నష్టాలను చర్చించడమే ఈ ప్రసంగం ఉద్దేశ్యం.

ప్రసంగం **2:** డేటా సెంటర్ల కోసం నిర్మిస్తున్న సోలార్**,** హైడ్రో**,** థర్మల్ ప్లాంట్లు**,** వాటిపై ప్రజా వ్యతిరేకత

డేటా సెంటర్ల వలన కలిగే పర్యవసానాలు, వాటిని స్థాపించిన ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాదు. ఈ డేటా సెంటర్లకు నిరంతరంగా నీరు, విద్యుత్ ను అందించడానికి ఆనకట్టలు, థర్మల్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, అణు విద్యుత్ కేంద్రాలు, ఆ విద్యుత్తు, నీటిని సరఫరా చేయడానికి కాలువలు, విద్యుత్ లైన్లు నిర్మించే క్రమంలో కూడా ఉంటుంది. ఈ ప్రాజెక్టులు వలన నిర్వాసితులయ్యే ప్రజల నుండి వ్యక్తమవుతున్న వ్యతిరేకతను గుర్తిస్తూ, డేటా సెంటర్ల కోసం ఈ విధ్వంసకర ప్రాజెక్టులను నెలకొల్పడం ఎంత వరకు సమంజసమనే విషయాన్ని ఆలోచించాలి.

ప్రసంగం **3:** డేటా సెంటర్లు**,** పర్యావరణ న్యాయం**,** పారదర్శకత**:** బేఖాతరైన చట్టాలు

ఈ బిగ్ టెక్ డేటా సెంటర్ల స్థాపనకు, మన ప్రభుత్వాలు నిబంధనలను సరళించడం, పర్యావరణ చట్టాలను నీరు గార్చడం, ప్రజలకు ప్రభుత్వాలు కల్పించాల్సిన పారదర్శకతను 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో విస్మరించడం ఎంతవరకు సమంజసం? తప్పుడు ఎన్.ఓ.సీ.లు, పర్యావరణ అనుమతులుతో పబ్లిక్ హియరింగ్సు, పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలను దాటివేయొచ్చా? మన చట్టాలు ప్రజల అభ్యున్నతికా లేక కార్పోరేట్లకు మన భవిష్యత్తును కట్టబెట్టడానికా?

ప్రసంగం **4:** డేటా సెంటర్ల కోసం భారీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు**:** పర్యావరణ ప్రభావాలు

గ్రీన్ ఎనర్జీ అంటే ఏమిటి? గ్రీన్ ఎనర్జీను సాకుగా చూపి, వాటి విధ్వాంసకర పర్యవసానాలను కప్పిపుచ్చాలా? కార్బన్ ఉద్గారాలు లేనట్లేనా ? గిగావాట్ల స్థాయిలో విద్యుత్తును వాడుకొనే డేటా సెంటర్లను ప్రోత్సహించడానికి మన ప్రభుత్వాలకు గ్రీన్ ఎనర్జీ ఎలా సమర్థనగా మారుతుందో ఈ ప్రసంగం విశ్లేషిస్తుంది. పూర్తిగా కేంద్రీకృతంగా, ప్రభుత్వ సబ్సిడీలతో స్థాపించే గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న గ్రీన్-ఎనర్జీ ప్రాజెక్ట్‌లు నిజంగా ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తున్నాయా?

ప్రసంగం **5:** డేటా సెంటర్లు**,** విద్యుత్ సరఫరా వ్యవస్థపై పొంచి ఉన్న ముప్పు

డేటా సెంటర్ల విద్యుత్ దాహాన్ని తీర్చడానికి, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన మన రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి, కార్పొరేట్ల ఇష్టానుసారం నిబంధనలను మారుస్తోంది. డీమ్డ్ డిస్ట్రిబ్యూషన్ లైసెన్స్‌లను మంజూరు చేయడం, భారీగా సబ్సిడీలు, టారిఫ్‌లపై మినహాయింపులు ఇవ్వడం వంటి అనేక నియంత్రణ సడలింపులను రాష్ట్రం చేసింది. అదనంగా 6.5 GW లోడ్ జోడించడం వల్ల కలిగే ముప్పులపై ఈ ప్రసంగం చర్చించి, ప్రజల ప్రాథమిక జీవన అవసరాలను ప్రమాదంలో పడేసే ఈ ప్రక్రియలో మన రాష్ట్ర ప్రాధాన్యతలను ప్రశ్నిస్తుంది.

ప్రసంగం **6:** నీటిపై హక్కులు**:** పోలవరం నీటి అసమాన పంపకాలు

మన రాష్ట్రంలో రాయలసీమ నుండి శ్రీకాకుళం వరకు, ప్రజల నీటి అవసరాలకు పోలవరమే పరిష్కారంగా చూపిస్తున్నారు. మరి భారీ నీటి వినియోగం ఉండే కొత్త పరిశ్రమలు వస్తున్న తరుణంలో, ఎవరికి అందాల్సిన నీటిని వీటికి తరలిస్తారు? పోలవరం ఎవరి కోసం నిర్మించారు? ఎవరి త్యాగాలపై నిర్మించారు? పోలవరం నీరు పంట పొలాలకూ, త్రాగు నీటి అవసరాలకు? లేక డేటా సెంటర్లకా?

ప్రసంగం **7:** ప్రశ్నించే గొంతుల అణిచివేత**,** నిఘా వ్యవస్థలు

విశాఖలో డేటా సెంటర్ ప్రాజెక్ట్‌ల ప్రకటన వెలువడినప్పటి నుండి, సోషల్ మీడియా పోస్టులపై నియంత్రణలు, తొలగింపుల, రాజకీయ బెదిరింపుల ద్వారా అసమ్మతి క్రమబద్ధంగా అణచివేయబడుతుంది. ఈ ప్రసంగం ఈ ఆంక్షల స్వభావాన్ని, కఠినమైన చట్టాలు, డిజిటల్ సెన్సార్‌షిప్, ప్రజా ఉద్యమాలలో ఇతర నిఘా వ్యవస్థల యొక్క దుర్వినియోగాన్ని ప్రశ్నిస్తుంది. అలాగే, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాల నుండి జవాబుదారీతనాన్ని కోరే గొంతుకలను నొక్కివేయడం వల్ల కలిగే ముప్పులను ఎత్తిచూపుతుంది.

ప్రసంగం **8:** మన వారసత్వం**.** మన ముందు**..** మన తరువాత**...**

విశాఖపట్నం రెండు చిత్రాలను కలిగి ఉంది: మనందరి ఊహలో ఉండే సుందర నగరం, మరో వైపు మనం నిశ్శబ్దంగా కోల్పోతున్న తీరం, కొండలు, సెలయేర్లు. ఇది మన వారసత్వం. ప్రతి లేఖ, పిల్ (PIL), నిరసన, ద్వారా ఇప్పటికీ పోరాడదగినది. మనం ఇప్పుడు రక్షించుకుంటున్నది మన సొంతం కాదు, మన తర్వాత తరాలకు మనం తీర్చాల్సిన రుణం.

ప్రసంగం **9:** ఉత్తరాంధ్ర అభివృద్ధి క్రమం**:** డేటా సెంటర్లుపై ప్రజా ప్రతిఘటన

భూమి మన దేశంలో ఎక్కువ మందికి జీవనాధారమైన ప్రాథమిక వనరు. కానీ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దీని యాజమాన్యం అట్టడుగు వర్గాల నుండి వ్యవస్థీకతంగా వేరు చేయబడుతుంది. ఈ ప్రసంగం ఉత్తరాంధ్రలో కులం, భూ యాజమాన్య గతిశీలత ద్వారా తర్లువాడ, ముడసర్లోవ, రాంబిల్లి డేటా సెంటర్ సైట్లలో భూ హక్కులు, భూ ఆక్రమణలను చర్చిస్తుంది. జీవనోపాధులను గండికొట్టి, ప్రజాస్వామ్య చట్టబద్ధమైన ఫ్రేమ్‌వర్క్‌లను నిర్వీర్యం చేయడం, ప్రజల నిరసనలను నేరంగా పరిగణించే రాజకీయ వాతావరణానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనను ఈ సదస్సు మరింతగా వివరిస్తుంది.

## Panels

**Panel 1: Subversion of the Law, Regulatory Lapses and the State**

Data center projects in Vizag have been approved behind closed doors, at record speeds, bypassing protective legal and environmental safeguards. This panel aims to discuss various aspects of the non-transparent process, right from policy amendments, MoUs, land acquisition, to environmental clearances. It also covers suppression of dissent and digital censorship.

**Panel 2: Big Tech Monopolies, Expansion of AI and the Question of Sovereignty**


The AI boom is rushing to acquire massive compute and centralise power. Big Tech's AI has been deployed for wars, surveillance, and censorship in collaboration with states. How to keep it in check when AI is eclipsing all of our lives? And with AI Data Centers shifting to countries like India, does mere residency guarantee sovereignty?

**Panel 3: Social Impacts & Resistance Against Data Centers**

Globally, people are opposing AI data centers over concerns of water usage, energy consumption, noise, and heat. In India, the issue is further aggravated by the fact that the allotted land for data centers is grabbed from marginalized communities, destabilising their livelihoods. This panel explores grassroots resistance emerging in response.

**Panel 4: The Uncounted Costs of AI Data Centres**

The public case for hyperscale AI data centres in coastal Andhra Pradesh rests on three assurances. One that the local environment can absorb the load, that the energy footprint will be "green," and that AI at this scale is inevitable and needed. This panel takes each assurance in turn, moving from the biophysical draw on land, water and air along a coast already carrying ports, refineries and thermal plants; the accounting rules that let an operator report 100% renewable operation while drawing thermal power off the AP grid and the larger  question of of who established that Andhra needs this much computing at all and whether "AI as inevitable" is itself a construct being externalised onto the public.




STOP.VIZAG.DATACENTER